
# ముదనష్టపు బ్రతుకులు

-రోషన్ మొగల్



ఆఫీసు నుండి నేరుగా వచ్చి తన మోపెడ్‌ను స్కూల్ కాంపౌండ్‌లో ఆపాడు లింగేశ్వర్. కాంపౌండ్ ఏ మాత్రం సందడి లేకుండా శూన్యంగా తోచడంతో ఆశ్చర్యంగా చుట్టూ గమనించాడు. ఒక్కడంటే ఒక్క పిల్లవాడూ లేడు. గేటు వెనక చెట్టు చాటునుండి పరిగెత్తుకుంటూ వచ్చి చెప్పాడు, వాచ్‌మెన్ "సాబ్! ఈ రోజు వర్షం వచ్చేట్లుందని ఓ ఆదా గంట ముందే స్కూల్ వదిలినాం సాబ్!"

ఉన్నట్లుండి గుండెల్లో పిడుగుపడినట్లు చలించి "మరి, నా కూతురు బంటీ ఏది?" అడిగాడు లింగేశ్వర్.

"బంటి! ఏ బంటి సాబ్?!" నల్ల బంటీయా.. తెల్ల బంటీయా.. ఎత్తు పళ్ళ బంటీయా.. చిన్న పిలక బంటీయా?!

వాచ్‌మెన్ ప్రశ్నలతో చిర్రెత్తిపోయిన లింగేశ్వర్ "లక్షసార్లు ఛెప్పాను. నేను రాకముందే అమ్మాయిని పంపవద్దని.. మీ ప్రిన్సిపాల్ ఎక్కడ" అంటూ కసకసా పళ్ళునూరి గొణిగాడు లింగేశ్వర్.

"మేము పంపలేదు సాబ్! గంట శబ్దం విని ఆ అమ్మాయే వెళ్ళిపోయి ఉంటాది సాబ్!"

వాచ్‌మెన్ తిరకాసు సమాధానానికి వళ్ళుమండి ప్రిన్సిపాల్ ఆఫీసు వైపు వడివడిగా వెళ్ళాడు.

అప్పటికే అరవైసార్లు పర్సనాలిటీ డెవలెప్‌మెంట్ క్లాసులకు అటెండయ్యి ఎన్.ఎల్.పి గూర్చి రీసర్చి చేస్తున్న ప్రిన్సిపాల్ పాయసం తనలో తాను నవ్వుకొంటూ నింపాదిగా కూర్చుని వున్నాడు.

లోనికి వెళ్ళీవెళ్ళగానే గొంతు చించుకొని అరచి చెప్పాడు లింగేశ్వర్ "ఏమండీ పాయసంగారూ.. స్కూలు పిల్లలు ఎక్కడికెళ్తున్నారు.. ఎవరితో వెళ్తున్నారు.. గమనిస్తున్నారా.. టైం కాకముందే గంట కొట్టమని ఎవరు చెప్పారు మీకు? మీ వ్యాన్‌కు డబ్బు కట్టి అందులో పంపడం లేదని ఈ విధంగా మమ్మల్ని హింసిస్తున్నారన్నమాట. నాకెందుకు నా పాపను నాకు తెచ్చి ఇవ్వండి.. ఐ వాంట్ మై బేబీ నౌ!" గగ్గోలుపెడ్తూ అరిచాడు. లింగేశ్వర్ నోటినుండి వచ్చిన తూటాలవంటి మాటల శబ్దానికి గదిలో వున్న చైతన్యం లేని వస్తువులు సయితం కంపించాయి. కానీ ప్రిన్సిపాల్ పాయసం ముఖంపై వున్న చిరునవ్వు చెదరలేదు.

"నిమ్మకాయను చూస్తే నోరు ఊరినట్లే పాప కనబడకపోతే ఆత్రం, ఆరాటం పెరుగుతాయి ఇవన్నీ సహజమే... రిలాక్స్ లింగంగారూ.. రిలాక్స్. మీ పాప ఎక్కడికెళ్లిందో కనుక్కుందాం. అరిస్తే ఆయాసం వస్తుందిగానీ, పాప వస్తుందా?" అని కూల్‌గా చెప్పి వాచ్‌మెన్‌ను పిలిచి "వ్యాన్‌లో ఎక్కిన వారిలో లింగంగారి పాప యు.కె.జి., ఇ సెక్షన్ బంటి ఉందేమో కనుక్కోండి" అంటూ మర్యాదగా ఆర్డర్ ఇచ్చాడు.

"ఏమండీ లింగంగారూ.. కొద్దిగా ఓపిక పట్టండి. పాప ఎక్కడికీ పోదు..వెతుకుదాం.. వెతికిద్దాం... అప్పటివరకు వంద నుంచి ఒకటి వరకు లెక్కపెట్టండి టెన్షన్ కాస్త తగ్గుతుంది," అంటూ నెంబర్ 100 కు ఫోన్ చేశాడు, "హలో! ఎ.ఎస్.ఐ. సన్యాసిరావు ఉన్నాడా?!.. లేదా.. హెడ్‌కానిస్టేబుల్ భోలేరాం..?"

పాయసం ఫోన్లు చేస్తుంటే లింగేశ్వర్ మెదడులో టెలిఫోన్ తీగలోని మాటలకంటే వేగంగా పరిగెడుతున్నాయి ఆలోచనలు.

"ఈ పిల్ల వేరే పిల్లలతో చేరి

ం ో డ ్డ ా ్ప

వెళ్ళిపోయి.. ఈపాటికి ఏ వాహనం కిందైనా..." ఈ ఆలోచన రాగానే లింగేశ్వర్ మనసు బరువైపోయి, కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

మరుక్షణమే భార్య కామాక్షమ్మ గుర్తొచ్చింది. ఆమె అసలే అనారోగ్యం మనిషి. సందర్భోచితంగా సర్వరోగాలు ఆవహించే ఆమెను కొన్ని వందల రకాల జాగ్రత్తలతో కొన్ని వేల సార్లు

హెచ్చరించి వున్నాడు డాక్టరు.

ఏది ఏమైనా ఎక్కువ దుఃఖాన్నిగానీ.. ఎక్కువ సంతోషాన్ని గానీ.. తట్టుకోలేదు ఆమె. ఆమె ఎక్కువగా ఆలోచిస్తే మెదడు నరాలు చిట్లవచ్చని, బి.పి. పెరిగితే శ్వాస ఆగవచ్చని మనసుకు కష్టం కలిగితే మతి భ్రమించవచ్చని.. అలాంటప్పుడు ఆమె మాట్లాడే మాటలకు పొంతన ఉండదని డాక్టరు హెచ్చరికలు గుర్తొచ్చి.. ఇంటి దగ్గర పాప రాకపోయేసరికి భార్య ఎంత ఆందోళనపడ్తుందోనన్న ఆలోచన రాగానే అక్కడ ఉండబుద్ధి కాలేదు లింగేశ్వర్‌కు.

తక్షణం ప్రిన్సిపాల్‌తో ''సార్ మీ ప్రయత్నం మీరు చేయండి. దొరకంగానే మా పక్కింటికి ఫోన్ చేయండి.. నేనూ వెతుకుతాను'' అంటూ స్కూటర్ స్టార్ట్ చేసి బయటపడ్డాడు లింగేశ్వర్.

స్టోన్‌హౌస్ పేట రోడ్డు.. కిక్కిరిసిన జనం.. ఆటోలు, పొగలు కక్కే స్కూటర్లు.. కార్లు.. రోడ్డు వెంబడి లింగేశ్వర్ కళ్ళు ప్రతి మూలలో పరికిస్తున్నాయి. చిన్నపిల్లలు కనబడితే తన పాపేనన్న భావంతో ప్రాణం లేచి వస్తోంది. తీరా దగ్గరికెళ్ళాక ఉత్సాహం తగ్గి ఆత్రం పెరుగుతోంది. మరోవైపు తన భార్య కామాక్షమ్మ ఎలా వుందోనన్న ఆందోళనతో ముందుకు పోనిచ్చాడు స్కూటర్.

* * *

కామాక్షమ్మ, లింగేశ్వర్‌కు లేక లేక .. పెళ్ళయిన పదేళ్ళ తరువాత పుట్టిన ఏకైక సంతానం బంటి. పుట్టినరోజే తల్లివద్ద పాలు చాలక ఏడ్చి, పై పాలుతాగిన ఘనత సృష్టించింది.. మూడేళ్ళ వయస్సులోనే మాటల పుట్ట, సందేహాల దిట్టగా పేరు పొందింది.

అటువంటి బంటి ప్రతిరోజు లింగేశ్వర్ స్కూటర్ వెనుక కూర్చొని ఉదయం 9 గం॥ స్కూలుకు బయలుదేరుతూ... ముందే బ్యాగు నిండా తినుబండారాలు సర్దుకొంటుంది. మధ్యాహ్నం భోజనంతో ఆయా తెచ్చిన చిరుతిండ్లు లెక్కించాక భోజనం తాకుతుంది.

స్కూలులో తినుబండారాల విషయంలో 'స్కూలు నిబంధనలను' తిరిగి రాయించిన బడుద్దాయి బంటి.

ఇష్టమైన తినుబండారాలు రోడ్డుపై కనబడితే ఐదేళ్ళ వయసులోనే స్కూటర్ దూకేసిన సాహసం బంటిది.

"అలాంటి బంటి ఎవరూ లేని ఏకాంతంలో ఆకలికి తట్టుకోలేక ఎలా అలమటిస్తుందో" అన్న ఆలోచనతో ఓ వైపు గారాలపట్టి.. బంగారు కొండ.. స్కూలు నుండి రాలేదే అని భార్య ఎంత దిగాలుపడి ఏమైపోయిందో అన్న ఆరాటం మరోవైపు... త్వరత్వరగా స్కూటర్ వరండాలో ఆపి వాచీ చూసుకొన్నాడు, లింగేశ్వర్. టైం 5 కావస్తోంది. 'ఇంకా బంటి ఇంటికి రాని విషయం.. ఇంట్లో అలజడి రేపకుండా ఉంటుందా?!' అనుకొంటూ వడివడిగా అడుగులు వేస్తే, ఇంట్లోకొచ్చిన లింగేశ్వర్‌కు అక్కడి దృశ్యం చూచి గుండె లయ తప్పింది.

కామేశ్వరమ్మ చెమటలతో పూర్తిగా తడిసిపోయి మంచంపై పడి ఉంది. నిమిషానికి నూట డెబ్భయ్‌సార్లు కొట్టుకొంటున్న గుండె శబ్దం బయటకు విన్పిస్తున్నట్లు అనిపిస్తోంది. దగ్గరకెళ్ళి ఆమె పరిస్థితి గమనించిన లింగేశ్వర్ ఆమె తలను తన ఒడిలో పెట్టుకొని ధైర్యం చెప్పాడు, "వస్తుందిలే కామాక్షీ.. రాకుండా ఎక్కడికి వెళ్తుందీ..?"

"ఎప్పుడండీ వచ్చేది. ప్రాణాలు పోయాకా.."


"అలా మాట్లాడకు కామాక్షీ' లింగేశ్వర్ గొంతు పూడిపోయింది.

"అసలు మన ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదండీ, ప్రభుత్వ ఉద్యోగులకు బాధ్యత అనేది అసలు లేదండీ..."

## నేను చూపిస్తేనే బూతా?

అడ్డూ ఆపూ లేని ఓ శృంగార సినిమాలో నగ్నంగా నటించినందుకు తమిళ పోలీసులు అరెస్టు చేస్తామని ప్రకటించడంతో షకీలా వారిపై విరుచుకుపడింది. "చిన్న చిన్న గుడ్డ పీలికలతో నటిస్తున్న హీరోయిన్లనొదిలి నా వెంట పడతారెందుకు వీళ్ళు. వాళ్ళు చూపిస్తేనేమో ఆహా... ఓహో.. అంటారా? నేను చూపిస్తేనేమో బూతుగా కనిపిస్తుందా? విషయమేంటో జయలలితనే అడిగి తేల్చుకుంటా" అంటూ తిట్ల పురాణాన్ని అందుకుందట షకీలా. ఇంతకీ షకీలా జయలలితని కలవడమెందుకో?






## ఊర్మిళ నిజాయితీ

తాగుడుకు బానిసైన భర్త వేధింపులకి తాళలేక కట్టుకున్న భార్య జీవితంపై విరక్తి చెంది బండరాయితో బాది భర్తను కడతేర్చిన వైనమిది. స్థానికంగా తీవ్ర కలకలంరేపిన ఈ సంఘటన ఈమధ్య జరిగింది. చింతల్‌బస్తీలో నివాసముంటున్న బి. కృష్ణ (40) సిఖ్ విలేజ్‌కి చెందిన ఊర్మిళకి 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ప్రవీణ (16), ప్రశాంతి (9), ప్రసాదు (7) వీరి సంతానం. కృష్ణ సారథి స్టుడియో వద్ద వున్న టెలికాం శాఖలో టి.ఎమ్. ఫోన్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అయితే కొంత కాలంగా భార్యాభర్తలు ఇరువురు తాగుడికి అలవాటు పడి నిత్యం ఇంట్లో పిల్లల సమక్షంలోనే పోట్లాడుకోవటం, తిట్టుకోవటం, భర్త కొట్టటం, వికృత చేష్టలు చేయటం వంటి చర్యలు జరిగేవి. రోజు మాదిరిగానే కృష్ణ శ్రీరామ నవమి పండుగ రోజున కూడా ఆఫీసుకి వెళ్ళి డ్యూటీ ముగించుకుని వస్తూ తప్పతాగి ఇంటికి వచ్చి భార్యపై అరుస్తూ కేకలు పెట్టసాగాడు. పండుగ రోజు కూడా తప్పతాగి తనని అవమానించటంతో విసుగు చెందిన భార్య ఊర్మిళ ఇంటిలో ఎవరూ లేని సమయంలో భర్తని షాబాద్ బండరాళ్ళతో తలపై పలుమార్లు బాది దారుణంగా చంపేసింది. తీవ్ర రక్తపు మడుగులో తల పగిలిన కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. భర్తని హత్య చేసిన అనంతరం బండరాయిని బయటికి తెచ్చిన తన భర్తని చంపానని స్థానికులకు, పోలీసులకు చెప్పటంతో వారు అవాక్కయ్యారు. చేసిన పాపం చెప్తే పోతుందని అనుకుందేమో, అదీ




గాక భార్యాభర్తల అనుబంధానికి సీతారాములు అంటారు, మరి అలాంటి శ్రీరామనవమి రోజు భర్తని చంపేసినా, నిజాయితీగా తన తప్పుని ఒప్పుకోవటం, సామాన్య విషయమా అండీ? మీరే చెప్పండి. మీరేమన్నా సరే ఊర్మిళకి జోహార్లు చెప్పాల్సిందే...!? ❋

"ఏంటి..ప్రభుత్వము.. చిత్తశుద్ధి అంటుంది. అన్నట్లు మన బంటీని ప్రైవేటు స్కూల్‌లోకదా చేర్పించింది..' అనుకొని అంతలో డాక్టరు చెప్పిన మాట గుర్తుకు వచ్చింది "షాకై బి.పి. పెరిగితే ఆమె మాట్లాడే మాటలకు అసలు సంబంధం ఉండదు".

"అవును కామాక్షీ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. ప్రభుత్వమనేదే దండగ.. ఈ ప్రభుత్వమే కాదు ఏ ప్రభుత్వమైనా దండగే. డిక్షనరీలో నుండి ఆ పదం తీసేయాలి" ఆమెను తృప్తి పరుచుటకు వంత పాడాడు లింగేశ్వర్.

"ఏమండీ.. ఇప్పుడు నాకేదో అయిపోతోందండీ.. ఇక నావల్ల కాదు.. ప్రాణం పోయేట్లు ఉందండీ.. ఊపిరి ఆగేట్లు ఉందండీ.. ఏమండీ ఒక్కమారు .. అలా నిలబడి రాజేశ్వరమ్మకు ఫోన్‌చేసి విషయం తెలుసుకుందేమో కనుక్కోండి"

తక్షణం ఆమె తలను తన మోకాలిపై నుండి దిండుపై పెట్టి.. రాజేశ్వరమ్మను కేకేసి పిలిచాడు. మరు నిమిషంలో ఆమె పెరటిగోడ దగ్గరగా నిలబడి "సమస్య మన ఒక్కరిది కాదంట అన్నగారూ మన కాలనీ మొత్తానిదంటా.. వస్తుంది.. వదినను అలా టెన్షన్ పడవద్దని చెప్పండి," అంది.

"ఏదో ఫోన్ అట.. చేశావామ్మా? మీ వదిన అడగమంది"

"ఇప్పటికి నాలుగుసార్లు చేశాను 'వస్తుంది.. వస్తుంది' అంటున్నారు వదినతో చెప్పండి" అని లోనికెళ్ళిపోయింది రాజేశ్వరమ్మ.

రాజేశ్వరమ్మ మాటలను తిరిగి మననం చేసుకొని "ఏంటి ఈ సమస్య అందరిదీనా మా పాపే కాకుండా.. కొంపదీసి స్కూల్ పిల్లలంతా కిడ్నాప్‌కి గురైనారా?" అనుకొని తలగోక్కుంటూ వచ్చి భార్యతో అదేమాట చెప్పాడు లింగేశ్వర్.


భార్యను సముదాయిస్తూ "చూడు కామాక్షీ! రాజేశ్వరమ్మ కూడా టెన్షన్ పడవద్దని చెప్పింది. అసలే నీ ఆరోగ్యరీత్యా టెన్షన్ మంచిది కాదు. చూడు నీవు లేని నా బ్రతుకు ఊహించగలనా... చెప్పు!" శాడ్ వాయిస్‌తో చెప్పాడు లింగేశ్వర్.

ముద్దగా తడిసిన కామాక్షమ్మ శరీరానికి పట్టిన చెమటను టవల్‌తో తుడుస్తూ ఏడుకొండలవాని పటం వైపు చూస్తూ మనసులో అనుకున్నాడు. 'ఒక్కగానొక్క కూతురు కనబడలేదని.. ఓ వైపు సతమతమౌతూంటే.. నాకున్న ఒక్కగానొక్క పెళ్ళాన్ని కూడా నా నుండి దూరం చేస్తావా స్వామీ..' బాధను దిగమ్రింగుతుంటే కన్నీళ్ళు వాటంతట అవే పొంగుకొస్తున్నాయి.

అంతలో గేటుదగ్గర చప్పుడు కావడంతో కళ్ళు తుడుచుకుంటూ, అటు చూశాడు, లింగేశ్వర్.

రెండు చేతులతో రెండు లాలీపాప్ పిప్పర్‌మెంట్లు ఒకదాని తరువాత ఒకటి చీకుతూ వచ్చింది, బంటి.

లింగేశ్వర్‌కు అగాధంలో వున్న ప్రాణం లేచి వచ్చినట్లయింది. పరిగెత్తుకుంటూ వెళ్ళి, పాపను గుండెలకు హత్తుకొని ముఖంపై 1,2,3,..6..7.. ముద్దులు పెడ్తుంటే, అమాయకంగా అడిగింది బంటీ... "ఏం డాడీ .. రోజుకు ఓ ముద్దేగా ఇచ్చేది... చాలు, వదులు లాలీపాప్ తినాలి."




"నీవు స్కూల్ నుండి తిన్నగా ఇంటికి రాకుండా ఎక్కడికెళ్ళావమ్మా! చూడు మీ అమ్మ నీ కోసం ఎంత పరేషాన్ అవుతోందో"

"నా కోసం అమ్మ పరేషాన్ అయ్యిందా? అన్నట్లు నేనెక్కడికెళ్ళాను? 'చింటు' వాళ్ళ డాడీ ఫారిన్ బిస్కెట్స్, లాలీపాప్స్ తెచ్చాడని నన్ను పిలిస్తే వాళ్ళింటికి వెళ్ళాను. ఎక్కడికంటే అక్కడికి వెళ్ళేందుకు నేనేమన్నా చిన్నపిల్లనా?!"




**రాత్రివేళల్లో దొంగల పాలిట "పంట" ఏది?**

"పవర్ కట్"!

* * *

**"పోలీసు శాఖ"కు "యూనిఫారమ్స్" దేనికి?**

దొంగోళ్ళు గుర్తించి పారిపోవటానికి!

* * *

**"చెల్లుబాటు" కాని "పెళ్ళి" ఏది?**

"సినిమా పెళ్ళి"!

* * *

**"గంగానది"కి "పవిత్రత" ఎలా వచ్చింది?**

"రాజకీయ నాయకులు" తమ "వాగ్దానాలు" అందులో కలుపుతారు కనుక!

* * *

**"పాదయాత్రలు" దేనికి?**

పత్రికలలో "ఫోటో"లు పడటానికి!

* * *

**జీవికి "మరో జన్మ" ఎందుకు?**

దేశాన్ని ఉద్ధరించటానికి!

* * *

**"మనిషి"కి మిగిలేది ఏమిటి?**

"ఆరడుగుల నేల"!

* * *

**"వందిమాగధులు" దేనికి?**

"పిల్లి"ని "సింహం"గా పొగడటానికి!

* * *

**"శుక్రవారం" దేనికి ప్రసిద్ధి?**

"కొత్త సినిమాల" "విడుదలకు"!

* * *

**"సంసారం" ఎప్పుడు "సాఫీ"గా నడుస్తుంది?**

భార్య "పగలు" డ్యూటీలోనూ, భర్త "రాత్రి" డ్యూటీలోనూ ఉద్యోగం వెలగబెడుతున్నప్పుడు! *

రాగం తీసి చెప్పింది బంటీ.

"సర్లే! పదమ్మా ముందు మీ అమ్మకు కనబడు" అంటూ తీసుకెళ్ళి "కామాక్షీ! వచ్చిందే.. మన బంటీ వచ్చేసింది" లోనికెళ్ళి వెళ్లగానే ఉక్కిరిబిక్కిరయ్యే ఆనందంతో చెప్పాడు లింగేశ్వర్.

"ఇక్కడ పోయే ప్రాణం ఆపుకోలేక ఉక్కపట్టి చస్తుంటే.. ఏమిటా ఆత్రం. బంటీ రావడం ఈ రోజేమైనా కొత్తా" రొప్పుతూ నీరసంగా అన్నది కామాక్షమ్మ.

"ఇప్పటివరకూ రాలేదని హైరానా పడ్డావుగా?!" ఆశ్చర్యంగా అడిగాడు లింగేశ్వర్.

"నేనా.. బంటీకోసమా.. అదెక్కడి కెళ్తుందండీ... ఎక్కడికెళ్ళినా అంత మెక్కేసి వస్తుంది. చిన్నపిల్ల అనేమాటేగానీ మీకంటే ఎక్కువ తెలివిగలదేలేండి" విసనకర్రతో విసురుకుంటూ చెప్పింది కామాక్షమ్మ.

ఆ సమాధానానికి షాక్ తిని డంగైపోయిన లింగేశ్వర్ "మరి దేనికి అంతలా పరేషాన్ అయిపోయినావ్" గుడ్లు నిలేసి అడిగాడు.

"ఏం లేదు రోజూ నాలుగు గంటలకు వచ్చే కరెంటు, ఇప్పటివరకూ రాలేదు. ఆరుగంటలకైనా వస్తుందో.. లేదోనని.. పరేషాన్ అవుతున్నాము. ఈ దరిద్రపు కరెంటు ఎప్పుడొస్తుందో ఏమో.. దేశంలో ఉన్న దరిద్రం మనరాష్ట్రంలో వున్న కరెంటుకే పట్టినట్లు ఉంది. చార్జీలు పెరగడం కరెంటేమో తగ్గడం.. మరోసారి రాజేశ్వరమ్మకు ఫోన్‌చేసి సరిగ్గా ఎప్పుడొస్తుందో కనుక్కోమని చెప్పండీ.."

ఈ మాటలు విన్న లింగేశ్వర్‌కు కోపం వచ్చింది. కోపాన్ని గట్టిగా దిగమింగుకొని "దీనికి హైరానాపడి ప్రాణాలమీదికి తెచ్చుకోవలసినది ఏముంది. ఆరు గంటలకు కాకుంటే ఏడు గంటలకు వస్తుంది. ఏం మునిగిందని అంత ఇదైపోయావ్" గట్టిగా అరిచాడు లింగేశ్వర్.

"ఆ.. ఏం మునిగిందా?! మీకేం తెలుసండీ.. 4 గం॥కల్లా ఆఫీసు నుండి వచ్చి ఫ్రెష్షై బట్టలు మార్చి 4 గం॥లకల్లా టింగురంగా అని సోగ్గాడిలా బజారులో తిరిగేవారు.. ఆరు గంటలకు కరెంటు రాకుంటే ఏమౌతుందో మీకేం తెలుసు?!"

"ఏమౌతుంది.. చస్తామా?!" కోపం నషాళానికి చేరింది.

"చావం కానీ.. 6 గంటలకు టి.వి.లో వచ్చే 'ముదనష్టపు బ్రతుకులు' సీరియల్ నెక్స్ట్ ఎపిసోడ్‌లో ఏమైందో తెలియక, చావురాక, బ్రతకలేక సస్పెన్స్‌తో నలిగిపోమూ... అన్నట్లు కరెంటు ఇవ్వలేని ప్రభుత్వం ఏం ప్రభుత్వమండీ..." అంటూ రొప్పుతూ రాగం తీస్తుండగా.. ఉన్నట్టుండి హాలులోని ట్యూబ్‌లైట్ ఒక్కసారిగా వెలిగి కాంతి విరజిమ్మింది. ఫ్యానుగాలి చిన్నగా పుంజుకునేకొద్దీ, మంచంపై ఉన్న కామేశ్వరమ్మలో కొత్త ఉత్తేజం పుంజుకుంది. "హమ్మయ్య.. ఏమైనా మన అధికారులు చాలా తెలివైనవాళ్ళండీ.. సమయానికి కరెంటు ఇచ్చారు. వాళ్ళకు తెలుసుగా ఈ "ముదనష్టపు బ్రతుకులు" గొప్పదనం.." అంటూ లేచి టి.వి. స్విచ్ఆన్ చేసింది, కామాక్షమ్మ.

సరిగ్గా అప్పుడే టి.వి. పై యాంకర్ ప్రత్యక్షమై వుంది. "ఇంకొద్ది క్షణాల్లో 'ముదనష్టపు బ్రతుకులు' సీరియల్ చూస్తారు."

టి.వీ. శబ్దం వెలువడగానే లోపలి గదిలో నుండి రెండేళ్ళుగా మంచం పట్టి ఉన్న కామాక్షమ్మ తల్లి మెల్లగా లేచి చేతిలో కర్ర, మరో చేత్తో గోడ సహాయం తీసుకుని నడవలేక నడుస్తూ టి.వీ. కెదురుగా గోడనానుకొని కూర్చొని "అమ్మాయ్ కామాక్షీ.. కొద్దిగా సౌండు పెంచవే.. సరిగా వినబడడం లేదు" అంది.

ఏం అర్థంకాక 'ముదనష్టపు బ్రతుకు'ల మహత్యం చూసి ఆశ్చర్యంతో కొయ్యలా నిలబడిపోయాడు లింగేశ్వర్. *